## జాబ్‌మేళాకు విశేష స్పందన



మొక్కలు నాటుతున్న రజిత రాజమల్లారెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 10. ప్రభాతవార్త :** మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జిల్లా గ్రామీణావృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వయించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభిచింది. ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి ప్రారంభించిన ఈ మేళాలో 164 మంది నిరుద్యోగులు పాల్గొనగా అందులో 121 మంది వివిధ కంపనీలకు ఎంపికయ్యారు. జాబ్‌మేళాలతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తా యని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలని ఈ సందర్బంగా ఎంపిపి రజిత రా జమల్లారెడ్డి అన్నారు. అనంతరం స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి మొక్కలు నాటారు. ఎంపిడివో రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## భూనిర్వాసితులకు న్యాయం చేయాలి



**షాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** చందన్‌వెల్లిలో సర్వే నెం.190లో అవకతవకలు జరిగాయని, బాధితులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హైతాబాద్‌లో 11వరోజు దీక్ష చేస్తున్నబాధిత రైతులకు మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ చందన్‌వెల్లి భూముల్లోని సర్వే నెం.190లో జరిగిన అవకతవకలు, నష్టపరిహారం అందలేదన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. బీజేపీ స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, నాయకులు ప్రతాప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నీరటి ఆంజనేయులు, అనంతం, రైతులు అంతయ్య, పెంటయ్య, శోభా, యాదమ్మ, బీమయ్య, నర్సింలు, బాలమ్మ ఉన్నారు.

# మహనీయుల త్యాగాలు మరువలేనివి



మొక్కలునాటి ఫ్రీడంపార్కును ప్రారంభించిన మంత్రి సబితారెడ్డి

**- వారిని స్మరించుకోవడం స్ఫూర్తిదాయకం**
**- మొక్కలునాటి ఫ్రీడంపార్కును ప్రారంభించిన మంత్రి సబితారెడ్డి**

**కందుకూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మాతృదేశం కోసం ప్రాణాలు వదిలిన వీరులు దేశభక్తులని వారి త్యాగాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని వారి త్యాగాలను స్మరిస్తు వారి ఆశయాల సాధనలో ముందుండాలని రాష్ట్ర విద్యాశాఖమాత్యులు సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలలో బాగంగా బుధవారం కందుకూరు మండలం కొత్తగూడ గ్రామంలో జరిగిన వనమమోత్సవ కార్యక్రమంలో బాగంగా మొక్కలు నాటి ఫ్రీడం పార్కును ప్రారంభించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా 75 మందిచేత మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు పరాయి పాలకుల చేతులలో బందిఅయిన భారతదేశం బంద విముక్తికోసం మహనీయుల త్యాగాలు మరువలేనివన్నారు. దేశ భక్తుల త్యాగాలను స్మరిస్తు దేశంకోసం తమవంతు సేవలు అందించాలన్నారు. ప్రతి ఒక్కరిలో జాతీయ భావాలు పెంపొందించేలా తెలంగాణ ముఖ్య మంత్రి కేసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజుల పాటు పెద్దఎత్తున వివిధ రకాల కర్యాక్రమాలను రూపొందించడం జరిగిందన్నారు. అ కార్యక్రమాలలో బాగస్వాములై దేశభక్తిని చాటుకుంటు కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఇలాంటి కార్యనక్రమాలు జీవితాంతం గుర్తుండి పోయేలా భావితరాలకు స్వాంతన చేకూరేలా మొక్కలు నాటాలని సూచించారు. భారత స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటా జాతీ య జెండాలను ఎగురవేసేలా మువ్వన్నెల జెండాలను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతిఇంటా జాతీయ జెండాలను ఎగురవేయాలని సూచించారు. ప్రజల ముఖాలలో చిరునవ్వులు ఉన్నప్పుడే ప్రజలకునిజమైన స్వాతంత్ర్యం ఉన్నట్లని దానికోసం ముఖ్య మంత్రి కేసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధికి నిదర్షణ మన్నారు. ఈ కార్యక్రమంలొ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఎంపిపి మందజ్యోతి, మార్కెట్‌కమిటీ చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చెర్మెన్ డి చంద్రశేఖర్, అయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు డైరెక్టర్‌లు, నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**భారత స్వాతంత్ర్య ద్విసప్తాహ వేడుకల్లో ప్రజలను భాగస్వామ్యులను చేయాలి : జిల్లా కలెక్టర్ హరీష్**

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 10, ప్రభాత వార్త:** దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్వి సప్తాహ వేడుకల్లో ప్రజలు భాగస్వామ్యులై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హరిష్ అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి నందనవనం పార్కులో బుధవారం దాదాపు 750 మొక్కలు నాటారు. అనంతరం నారపల్లి 17 వ వార్డులో ఫ్రీడమ్ పార్కు మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్కు స్థలాలు కాపాడుకోని మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటి భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలని అన్నారు. నందన వనం పార్కులో 750 మొక్కలు, ఫ్రీడమ్ పార్కులో 75 మొక్కలు నాటినట్లు మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. చైర్మన్ బి. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ జాన్ కలెక్టర్ శ్యాంసన్, డీఎఫ్‌వో. అశోక్ కుమార్, ఫారెస్ట్ రీజనల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ రీజనల్ ఆఫీసర్ కన్నా నాయక్, మున్సిపల్ కమిషనర్ అర్ర సురేశ్, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు మోటుపల్లి పోచమ్మ, అబ్బవతి సరిత, సుధాలక్ష్మి, మెట్టు బాల్ రెడ్డి, నల్లవెల్లి లక్ష్మి, గొంగళ్ల మహేశ్, కొ ఆప్షన్ సభ్యులు ఎండీ. అక్రం అలీ, దాసరి శంకర్, టీఆర్ఎస్ నాయకులు నల్లవెల్లి శేఖర్, బద్దం జగన్‌మోహన్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, ఏఈ. నరేశ్, ఫారెస్ట్ అధికారి రంజిత్ కుమార్, అబ్బవతి నర్సింహ, బద్దం జగన్‌మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నారపల్లి నందనవనం పార్కులో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న జిల్లా కలెక్టర్ హరీష్, చైర్మన్ కొండల్ రెడ్డి తదితరులు



పదవీ భ్యాతలు స్వీకరిస్తున్న సురసాని సురేందర్‌రెడ్డి

## మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి

**సురసాని సురేందర్‌రెడ్డి**

**మహేశ్వరం, ఆగస్టు 10, ప్రభాతవార్త :** మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా సురసాని సురేందర్‌రెడ్డి బుధవారం మహేశ్వరం నియోజకవర్గ కేం ద్రంలో గల మార్కెట్ కమిటీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రానున్న రోజుల్లో మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి సహకారంతో మహేశ్వరం మార్కెట్ కమిటీని ప్రగతి పథంలో నడిపిస్తానన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఆనందం, డైరెక్టర్లు పొట్టి ఆనంద్, పిట్టల పాండుముదిరాజ్, దేవాలాల్‌నాయక్, బాట సురేష , నాసర్‌ఖాన్, చంద్రశేఖర్‌రెడ్డి, మునావత్ రవి, దేవరాం, కిష్టయ్య, రాజు, ఆంజనేయులు, కిరణ్మయిశ్రీధర్, మహేశ్వరం సర ్పంచ్ ప్రియాంకరాజేష్, సోసైటి చైర్మెన్లు పాండుయాదవ్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్



నూతన కలెక్టరేట్ భవనాన్ని సందర్శించి పరిశీలించిన కలెక్టర్ హరీశ్,పాల్గొన్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ హరీశ్ బుధవారం సందర్శించి పరిశీలించారు. శామీర్‌పేట మండలంలోని అంతాయిపల్లిలో ఈ నెల 17న సిఎం కెసిఆర్ విచ్చేసి నూతన జిల్లా కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగ కలెక్టర్ విచ్చేసి నూతన భవనంలో పర్యటించి అన్ని విభాగాలను తిరిగి పరిశీలించారు. పనులు ఏమైనా పెండింగ్‌లో ఉంటే రెండు,మూడు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎం విచ్చేస్తున్నందున జిల్లా అధికారులు అందరు అప్రమత్తంగ ఉండాలని ఆయన అన్నారు. అధికారులు అందరు సమన్వయంతో ఉండి సిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. నూతన కలెక్టరేట్ భవనంలో రంగురంగులతో విద్యుత్ దీపాలతో అలంకరించాలని కలెక్టర్ సూచించారు. ఆవరణలో, చుట్టుపక్కల ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను నాటాలన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో పచ్చదనం అందమైన పూలమొక్కలను నాటాలన్నారు.కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్లు శ్యాంసన్, లింగ్యానాయక్, జడ్పీసిఇఓ దేవసహాయం, డిసిపి సందీప్, డిఆర్‌డిఓ పద్మజారాణి, ఆర్అండ్‌బి శ్రీనివాస్ మూర్తి, పంచాయతీరాజ్ అధికారులు, కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, డిపిఓ రమణమూర్తి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవం

**- సిఎం కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభం**
**- అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**
**రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10, ప్రభాతవార్త**

ఈ నెల 17వ తేదీన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు విచ్చేసి ప్రారంభించనున్నట్లు, దీనికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి ఆదేశించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతన భవన కలెక్టరేట్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హరీశ్ అధ్యక్షతన జిల్లా అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17న మధ్యాహ్నం 3గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు విచ్చేసి నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించనున్నట్లు వివరించారు. శామీర్‌పేట మండలం అంతాయిపల్లిలో నిర్మించిన నూతన సమీకృత మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ భవనాన్ని సిఎం కెసిఆర్ విచ్చేసి లాంఛనంగ ప్రారంభించనున్నారని ఆయన తెలిపారు. ఈ విషయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కొత్త కలెక్టరేట్ భవనాన్ని అన్ని హంగులతో నిర్మించినందున విద్యుత్ కాంతులతో అలంకరణ చేయాలని, అన్ని వసతులు ముందుగానే ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా భారీ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించటం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లాలో కొత్తగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవనంలో మిగిలిన పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను మంత్రి మల్లారెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి స్వయంగ సిఎం కెసిఆర్ వస్తున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అన్ని రకాల సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులకు ఆయా పనులకు సంబంధించి బాధ్యత తీసుకుంటే కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలెక్టరేట్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి మల్లారెడ్డి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ హరీశ్, జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంసన్, లింగ్యానాయక్, జడ్పీ సిఇఓ దేవసహాయం, డిఆర్‌డిఓ పద్మజారాణి, ఆర్అండ్‌బి, పిఆర్ అధికారులు, కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, డిపిఓ రమణమూర్తి, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్ శ్యాంసన్,లింగ్యానాయక్ తదితరులు

## మండలానికి అందుబాటులో పరమపద వాహనం

**మంత్రి చామకూర మల్లారెడ్డి**



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వాహనాన్ని ప్రారంభిస్తున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలానికి సంబంధించి ఉచిత పరమపద వాహనాన్ని మల్లారెడ్డి సేవాట్రస్ట్ ద్వారా అందుబాటులోకి తెచ్చారు. ఘట్‌కేసర్ మున్సిపల్ యంనంపేట్ చౌరస్తాలోని మేడ్చల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో బుధవారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ఉచిత పరమపద వాహనాన్ని ప్రారంభించారు. మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఉచిత పరమపద వాహనాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వాహనం అందుబాటులో ఉంటుందని మండ లానికి చెందిన వారు మరణిస్తె అంత్యక్రియల నిర్వహణ కోసం వాహనాన్ని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, సర్పంచులు ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, కాలేరు సురేశ్, కొంతం వెంకటరెడ్డి, నల్లోళ్ల యాదగిరి, మాజీ సర్పంచులు బైరు రాములుగౌడ్, బట్టె శంకర్, మాజీ ఎంపిటిసిలు నాగులపల్లి రమేశ్, కందుల కుమార్, మంకం రవి, సహకార సంఘం డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి పాల్గొన్నారు.

### ఘనంగా ఆలయ సంప్రోక్షణ మహోత్సవాలు

**మేడ్చల్, ఆగస్టు 10. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రామభక్త అంజనేయ స్వామి ఆలయ ప్రారంభ సంప్రోక్షణ మహోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు.సర్పంచ్ బాబు యాదవ్, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, తహసీల్దార్ గీత, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, ఉప సర్పంచ్ వెంకటేష్. వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఆలయ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న నేతలు

## త్యాగధనుల ఫలితమే 75 ఏళ్ల స్వాతంత్ర్యం

**స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



నందిగామ హైస్కూల్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**నందిగామ, ఆగస్టు 10, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య భారత 75 ఏళ్ల స్వాతంత్ర్యం అనేక మంది త్యాగధనుల ఫలితమని, భారతదేశపు మువ్వన్నెల జెండాకు ప్రాణం పోసిన మహోన్నతమైన వ్యక్తి పింగళి వెంకయ్య త్యాగం ఆజరామరమని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని బుధవారం నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో హైస్కూల్‌లో జరిగిన హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్రోద్యమంలో ప్రాణాలు కోల్పోయిన మహనీయులను స్మరిస్తూ వారి అడుగు జాడల్లో నడవాలన్నారు. విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలని,కష్టమని కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత్తులుగా ఎదగాలన్నారు. నందిగామలో కొత్తగా నిర్మించిన పోలీస్‌స్టేషన్ ఆవరణలో శంషాబాద్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి, ఏసీపీ కుశల్కర్‌లు మొక్కలు నాటారు. సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రామయ్య నేతృత్వంలో జరిగిన స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలో భాగంగా వనమహోత్సవ కార్య క్రమానికి విచ్చేసిన శంషాబాద్ డిసీపీ, షాద్‌నగర్ ఏసీపీలకు విద్యార్థులు మువ్వన్నెల జెండాలతో, రంగుల బెలూన్‌లతో స్వాగతించిన తీరు చూపరులను ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో జెడ్పీవైస్ చైర్మన్ ఈటగణేష్,ఎంపీపీ ఎం ప్రియాంక,ఎంపీడీవో బాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ కుమార్‌గౌడ్, మాజీ ఎఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, ఎస్సై ధనుంజయ్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రత్నయ్య, ఉపాధ్యాయులు, పోలీస్‌సిబ్బంది, నాయకులు నెరేళ్ల బాల్‌రెడ్డి, ఈశ్వర్,జాంగారి రాములు, ఎర్రగాని రమేష్, తుప్పుడు కిష్టయ్య,కోర్నగోపాల్, డి చైతన్య, విద్యార్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొత్త పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న శంషాబాద్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి

# బైపాస్ బాధితులకు అందని పరిహారం

**నడిరోడ్డులో ఒంటిపై పెట్రోల్ పోసుకొన్న బాధితుడు**

**పరిహారం కోసం వెళ్తే పోలీసులతో బెదిరింపులు**

**న్యాయం చేయాలంటూ వేడుకోలు**

**తాండూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త :** బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూమి కోల్పోయిన బాధిత కుటుంబానికి పరిహారం చెల్లించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాప్యం చేస్తున్నారంటు బాధిత కుటుంబానికి చెందిన యువకుడు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో చోటుచేసుకుంది. ఇందుకు సంబందించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు మున్సిపల్ పరిధిలోని సాయిపూర్‌కు చెందిన శామమ్మ, కుమారుడు నరేష్‌లకు యాలాల మండలం కోకట్ సరిహద్దు పరిధిలో సర్వే నెంబర్ 61లో ఎకరా మూడు గుంటల పట్టా భూమి ఉంది. అయితే, గత నాలుగేళ్ల క్రితం ప్రారంభించిన బైపాస్ రోడ్డు నిర్మాణంలో శామ్మకు చెందిన భూమిలో 20గుంటలు రోడ్డు నిర్మాణంలో కోల్పోతుంది. ఈ విషయంలో వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి సుమారు రూ.9లక్షలు పరిహారం చెల్లించాల్సి ఉంది. గత ఏడు నెలల క్రితం వారి పట్టా భూమిలో నుండి రోడ్డు పనులు ప్రారంభించడంతో శామమ్మ, కుమరుడు నరేష్‌లు అడ్డుకున్నారు. పరిహారం చెల్లించేవరకు రోడ్డు పనులు ప్రారంబించవద్దని కోరారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే బందువు మద్య వర్థిగా వెళ్లి బాధితులకు నచ్చచెప్పారు. మీకు రావలసిని రూ.9లక్షల నష్టపరిహారం ప్రభుత్వం నుండి మంజూరైందని, ప్రభుత్వం నుండి రాకపోతే మీకు పరిహారం డబ్బులు ఇచ్చే బాధ్యత నాదే అంటూ బాధితులకు రూ.100బాండు పేపర్‌ను వ్రాసి ఇచ్చారు. ఎమ్మెల్యే బందువు ఇచ్చిన గడువు ముగిసిపోవడంతో గత ఏడు నెలలుగా పరిహారం కోసం పలుమార్లు ఫోన్ చేసినా పట్టించుకోవడం లేదని, రేపు, మాపు అంటూ సాగదీస్తున్నారని బాధితులు ఆవేధన వ్యక్తం చేశారు. అయితే, పరిహారం చెల్లించే వరకు తమ పొలం గుండా వెళ్తున్న రహదారి పనులు ఆపాలని వెళ్తే పోలీసులకు సమాచారం అందించి తమను బయభ్రాంతులకు గురిచేస్తున్నారని, తమను ఎప్పుడు పడితే అప్పుడు పోలీస్టేషన్‌కు రావాలని వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఓ వైపు పరిహారం రాకపోవడం, మరోవైపు వేధింపులతో విసుగు చెందిన నరేష్ బుధవారం సాయిపూర్‌లోని నడిరోడ్డులో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. గమనించిన స్థానికులు అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి నరేష్‌ను అదుపులోకి తీసుకొని నచ్చచెప్పారు. అయితే, తమకు ఎలాగైనా న్యాయం జరగాలని, కావాలనే తమకు నష్టపరిహారం రాకుండా అండ్డుకుంటున్నారని ఆరోపించారు. తమకు ఎవరు అండగా లేరని, తమకు పరిహారం చెల్లిస్తే చాలంటూ శామ్మతో పాటు నరేష్ మీడియాతో వాపోయారు. తమ కుటుంబానికి ఎమైనా జరిగితే, ఎమ్మెల్యే బందువుతో పాటు పోలీసులదే బాద్యత అంటూ పేర్కొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న బాధితులు

## నేటి నుంచి రాఘవేంద్రస్వామి స్వామి ఆరాధన మహోత్సవాలు

**శామీర్‌పేట, ఆగస్టు 10, ప్రభాతవార్త**

తూంకుంట సమీపంలోని శ్రీ గాయిత్రీ మహాక్షేత్రంలో శ్రీ రాఘవేంద్రస్వామిజి 351వ ఆరాధన మహోత్సవాలు ఈ నెల 11నుంచి 14వ తేదీ వరకు జరుగనున్నట్లు ఆలయ నిర్వాహకలు పేర్కొన్నారు. శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎస్‌విఎల్‌ఎన్ మూర్తి పేర్కొన్నారు. 11న గురువారం సాయంత్రం 5గంటలకు ధ్వజరోహణం, గోపూజ, ధాన్యపూజ కార్యక్రమాలతో ఆరాధన మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 12న శ్రీరాఘవేంద్రస్వామి పూర్వారాధన, ఉదయం నుంచి సాయత్రం వరకు ఆరాధన నిత్యపూజలు జరుగనున్నాయి. 13న శ్రీరాఘవేంద్రస్వామి మధారాదన, ప్రత్యేక పూజలు, 14న శ్రీరాఘవేంద్రస్వామి ఉత్తరాధన ప్రత్యేక పూజలు జరుగనున్నట్లు తెలిపారు. భక్తులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకోవాలని ఆయన సూచించారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల వారితో పాటు నగరంలోని పలు ప్రాంతాల నుంచి కూడ భక్తులు పాల్గొనటం జరుగుతుందన్నారు.

## శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదానం



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 10, ప్రభాతవార్త**

ఉప్పరిపల్లి గ్రామ సమీపంలో శ్రీపెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం జరుగుతున్నందున బుధవారం దాతల చేయూతతో 109వ బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాత అలుగోలు వెంకటరమణ, మేరి, కూతుళ్ల సాయి సుకన్య, బింధుశ్రీ, శ్రీపెద్దమ్మ తల్లి గుడి సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న ఉప్పరిపల్లిలో శ్రీపెద్దమ్మతల్లి ఆలయం వద్ద దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అన్నదాతలు శ్రీపెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉప్పరిపల్లి గ్రామ ప్రజలతో పాటు పలు గ్రామాల నుంచి భక్తులు కూడ పాల్గొని పక్కనే ఉన్న శ్రీపెద్దమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దాతలతో పాటు శ్రీపెద్దమ్మతల్లి గుడి సేవా సమితి పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్రం నుంచి వచ్చే నిధుల వివరాలు ఇవ్వండి



పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 10, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల పూర్తి వివరాల కోసం తుర్కపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డికి శామీర్‌పేట మండల బిజెపి నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డిని కలిసి కేంద్రం నిధుల వివరాలు తెలుపాలని బిజెపి నాయకులు కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కీసరి నర్సింగ్‌రావు, నాయకులు మేడబోయిన నర్సింగ్‌రావు, నీరుడి అశోక్, గోదా వినోద్‌కుమార్, శేఖర్, రమేశ్, తదితరులు పాల్గొనగా దీనిలో గ్రామ నాయకులు జి.వేణుగోపాల్‌రెడ్డి కూడ పాల్గొన్నారు.

## టీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు



ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్ పార్టీలో చేరిన నాయకులు

**బొంరాస్‌పేట్, ఆగస్టు10ప్రభాతవార్త** ః ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మెట్లకుంట, బోట్లోనితాండకు చెందిన కాంగ్రేస్‌పార్టీ నాయకులు బుధవారం నాడు 20 మంది నాయకులు కండువాకప్పి టీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు తమ గ్రామాలకు ఎమ్మెల్యే సహకారంతో సిసి, బీటీ రోడ్డులు మంజూరు చేయడం, తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటు చూసి పార్టీలో చేరుతు న్నారన్నారు. బో ట్లోని తాండకు కాంగ్రేస్‌పార్టీకి చెందిన ఉపసర్పంచ్ సూర్యనా యక్, మెట్లకుంట గ్రామానికి చెందిన శ్రీశాంత్‌రెడ్డి, మైపాల్‌రెడ్డితో పాటు 20మం ది టీఆర్‌ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కోట్ల యాదగిరి, టీటీ రామునాయక్, సదర్శన్‌రెడ్డి, మహేష్, దేశ్యానాయక్, నారా యణరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నేహ్రూనాయక్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి హానికరం

**యాచారం, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి హానికరమని గునగల్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ హేమీమా పేర్కొన్నారు. బుధవారం స్థానిక పాఠశాలలో ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇబ్బడి ముబ్బడి ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణం దెబ్బతింటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణం దెబ్బతినడంతో పాటు పలు అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగి ఉండే ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను వినియోగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, గ్రామ కార్యదర్శి రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్



మొక్కలు నాటిన సిఐ సుధీర్‌కుమార్, ఎంపిపి,జడ్పీటిసి, సర్పంచు, తదితరులు



మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు



మొక్కలు నాటుతున్న జడ్పీటీసీ, ప్రజాప్రతినిధులు



ప్రతాప సింగారంలో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి తదితరులు

# ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

## మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు

**శామీర్‌పేట, ఆగస్టు 10, ప్రభాతవార్త**

స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగ వనమహోత్సవంను పురస్కరించుకుని మొక్కలను శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఎంపిడిఓ జి.వాణి, సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని మొక్కలను నాటారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామ పరిధిలో 75సంవత్సరాల భారత స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగ ప్రభుత్వ సూచనల మేరకు జాతీయపతాకాన్ని ఆవిష్కరించి మొక్కలను నాటారు. అలియాబాద్ గ్రామ పంచాయతీ సర్పంచు గుర్క కుమార్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం జరిగింది. సిఐ సుధీర్‌కుమార్‌తో పాటు ఎస్‌ఐలు వీరశేఖర్, రవికుమార్, పోలీస్ సిబ్బంది కూడ పాల్గొని మొక్కలను నాటారు. అదే విధంగ యాడారం గ్రామంలో గ్రామ సర్పంచు వై.సుజాత ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. దీనిలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**అద్రాస్‌పల్లిలో...**

మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగ వన మహోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు ప్రజాప్రతి నిధులు, అధికారులు, నాయకులు పాల్గొని మొక్కలను నాటారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామంలో వనమహోత్సవం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి వి.హారికమురళీగౌడ్, సర్పంచు బి.లలితనర్సింలు, ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి, ఉపసర్పంచు జహంగీర్, పలువురు ప్రజాప్రతి నిధులు, నాయకులు పాల్గొని మొక్కలను నాటారు. గ్రామ ప్రజ లు కూడ పాల్గొన్నారు.

**షాబాద్‌లో..**

**షాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :**

75ఏళ్ల స్వతంత్ర్య భారతంలో స్వతంత్ర్య భారత ద్విసప్తహ వజ్రోత్సవాలను ఊరువాడ, ఇంటింట ఘనంగా నిర్వహించాలని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. ద్విసప్తహ వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని కక్కులూరు గ్రామంలో విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి క్రీడా ప్రాంగణంలో 75 మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర, త్యాగాలకు ప్రతీకగా ఈ ఏడాది స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవాలన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలన్నారు. మండలంలోని అని్న గ్రామాల్లో ఇంటింటికి జాతీయ పతాకాన్ని అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీల సహకారంతో పంపిణీ చేస్తారన్నారు. మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ బి.మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ భానూరి మమతజీవన్‌రెడ్డి, ఎంపీటీసీ కరు ణాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివా స్‌గౌడ్, తహసీల్దారు సైదులు, ఎంపీడీవో అనురాధ, విద్యావేత్త మల్లారెడ్డి, సీనియర్ నాయకులు రమేష్‌యా దవ్, వార్డు సభ్యులు రమేష్, శేరి నర్సింలు, భాస్కర్, కృష్ణ ఉన్నారు.

**ఘట్‌కేసర్ రూరల్‌లో..**

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండలంలోని ప్రతాప సింగారంలో జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి మొక్కలు నాటి నీళ్లు పోశారు. భారత దేశ స్వాతంత్ర్య రజోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలునాటి పెంచాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించడానికి మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివశంకర్, కార్యదర్శి నరేశ్, వార్డు సభ్యులు మురళీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట్‌లో..**

బొంరాస్‌పేట్, ఆగస్టు10ప్రభాతవార్త ః 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలో భాగంగా బుధవారం నాడు ఏర్పుమళ్ళ, బాపల్లితాండలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు దేశభక్తి పాటల పోటీలను నిర్వహించారు. పాటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగింది. మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో కార్యదర్శులు, సర్పంచ్‌లు వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటడం జరిగింది. ఉపాధ్యాయులు పద్మారావు, గౌరారం గోపాల్, నీలకంఠం, శ్రీను, సురేష్ పాల్గొన్నారు.



విద్యార్థులచే ప్రదర్శన చేస్తున్న ఉపాధ్యాయులు



విద్యార్థులకు బ్యాగులను అందజేస్తున్న బల్వంత్‌రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ డైరెక్టర్ రాఘవరెడ్డి

## విద్యార్థులను ఆదుకునేందుకు దాతల ముందుకు రావాలి

**-ముడిమ్యాల పిఏసిఎస్ డైరెక్టర్ రాఘవరెడ్డి పిలుపు**

**చేవెళ్ళ, ఆగస్టు 10, ప్రభాతవార్త**

కందవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని ముడిమ్యాల పిఏసిఎస్ డైరెక్టర్ రాఘవరెడ్డి పిలుపునిచ్చారు. బుదవారం చేవెళ్ల మండల కందవాడ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సీనియర్ నాయకుడు సోలిపురం బల్వం త్‌రెడ్డి చేతులమిదూగా బ్యాగులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భం గాముడిమ్యాల పిఏసిఎస్ డైరెక్టర్ రాఘవరెడ్డి మాట్లాడుతూ విద్యను పటిష్టం చేసేందుకు తాను ఎల్లప్పుడు సహకారం చేస్తామన్నారు. పాఠశాలలోని పేద విద్యార్థుల చదువుకు ఎం సహయం చేసేందుకైన ముందుంటామన్నారు. పాఠశాలలో చదివిన నేను ప్రస్తుతం ఈ స్థాయిలో ఉన్నానని, ప్రతి ఒక్కరు కూడ బాగ చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాల అభివృద్ధికి తన మం తు సహాయ సహకారాలు అందించేందుకు నిరంతరం సిద్ధంగా ఉన్నామని చేవెళ్ళ మండల సీనియర్ నాయకుడు సోలిపురం బల్వంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్‌ఎంసి చైర్మన్ మోసిన్, గ్రామ వార్డు మెంబర్ చంద్రయ్య, నర్సింలు, నవీన్, రామచందర్, ప్రధానోపాధ్యాయుడు బి.నరేందర్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, రమాణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలి



జాతీయ పతాకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కొత్తూర్, ఆగస్టు 10, ప్రభాతవార్త :**

అజాధికా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం కొత్తూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాజుచారి ఆధ్వర్యంలో కొత్తూర్ చౌరస్తాలో జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.... 75సంవత్సరాల స్వతంత్ర్య భారతంలో మన దేశ స్వాతంత్ర్య సమరంలో ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన ఎంతో మంది సమరయోధులకు నివాళులర్పించి ప్రతి భారతీయుడు తమ ఇంటిపై జెండా ఎగరవేయాలని ఈ దేశ ప్రగతికి పునరంకితం కావాలని దేశ సమగ్రతను కాపాడాలన్నారు. బుధవారం కొత్తూర్‌లో దుకాణాదారులకు జాతీయ జెండాల పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా రోడ్డు పక్కన పండ్ల దుకాణాదారులకు జాతీయ జెండాలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే దేశ భక్తి ఇమడింపజేయాలన్నారు. పార్టీలకతీతంగా ప్రతి భారతీయ పౌరుడు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలన్నారు. నరేంద్రమోడీ నేతృత్వంలో భారతదేశం ప్రగతి పథంలో అభివృద్ధిలో దూసుకుపోతున్న సందరా భ్నని గుర్తు చేశారు. ప్రపంచ దేశాలు సైతం భారతదేశాన్ని అనుసరిస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి అమ్దపురం నర్సింహ్మాగౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రణదీర్‌గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పిట్టల శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షులు అరవింద్, ఉపాధ్యక్షులు జగన్, కార్యదర్శి కోస్గి మల్లేష్, ఏనుగు రవీందర్‌రెడ్డి, ఏనుగు ప్రేమేందర్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు శివనాయక్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సురేందర్, నాగని నవీన్ కుమార్, రాజురెడ్డి శ్రీశైలం, మహేష్, పాశం సురేష్, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**పెద్దేముల్ ఎస్ఐ రవూఫ్**

**పెద్దేముల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఆగస్టు 15 నాటికి స్వాతంత్రం పొంది 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా నేడు ( గురువారం) తలపెట్టిన ఫ్రీడం రన్ కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దేముల్ ఎస్ఐ రవూఫ్ పిలుపునిచ్చారు. ఉదయం 6-30 గంటలకు పెద్దేముల్ చౌరాస్తా నుంచి మారెపల్లి గేటు వరకు నిర్వహించే ఫ్రీడం రన్ కార్యాక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువకులతో పాటు ప్రతి గ్రామం నుంచి 10 మంది చొప్పున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



నూతనంగా ఎన్నికైన మండల యువజన కాంగ్రెస్ కమిటీకి నియాయకపత్రం అందజేస్తున్న దృశ్యం

## చేవెళ్ళ మండల యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక పూర్తి

**చేవెళ్ళ, ఆగస్టు 10, ప్రభాతవార్త**

చేవెళ్ల మండల యువజన కాంగ్రేస్ కమిటి ఎన్నిక పూర్తి చేశామని చేవెళ్ల మండల యువజన కాంగ్రేస్ అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్ తెలిపారు. నియోజకవర్గం అద్యక్షుడు గుడిపల్లి పెంటారెడ్డి, టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు యాలాల మహేశ్వర్‌రెడ్డి, రెడ్డి మదుసూదన్ గుప్తా, పెంటయ్య గౌడ్, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు సున్నపు వసంతం, మండల పార్టీ వీరేందర్‌రెడ్డి, కార్యదర్శి గుండాల రాములు, పిఏసిఎస్ అద్యక్షుడు ప్రతాప్‌రెడ్డిల అద్వర్యంలో పూర్తి స్థాయిలో ఎన్నిక చేయడం జరిగిదన్నారు. ఉపాద్యక్షుడులుగా కందికొండ మహేందర్‌రెడ్డి, జైన్ రామ్‌రెడ్డి, తాళ్లపల్లి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శులుగా గణపురం తరుణ్, ధవల్‌గారి కరుణాకర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఎస్. మహేదర్, పడాల బాబుకుమార్ పుట్ట, మహమ్మద్ రఫ్ క్, కార్యదర్శులుగా బేకరీ దామోదర్, కందికొండ పృద్వీ, పుప్పాల సరేందర్, గౌరారం విష్ణువర్ధన్, చింతకింది అరుణ్ కుమార్‌రెడ్డి, బ్యాగరి వినయ్, మండల సోషల్ మిడియా కన్వీనర్‌గా ఆలూరు వెంకటేష్‌లను ఎన్నికున్నామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటిని బుదవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అతిథి గృహం ముందు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉప అద్యక్షుడు పాండు యాదవ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, బాలయ్య, సత్యం, హనిఫ్ బాయ్, యాదగిరి, పాషా, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్పిని కలిసిన చేవెళ్ల బిఎస్పి కార్యవర్గం

**బిఎస్పి వైపే అన్ని వర్గాలు : ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు**

**చేవెళ్ల గడ్డపై బిఎస్పి జెండా ఎగరవేస్తాం : విజేయ్ ఆర్యా క్షత్రియా**




హైద్రాబాద్‌లోని బిఎస్పి పార్టీ కార్యాలయంలో బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసి పూలబొకేను అందజేస్తున్న నాయకులు

**మొయినాబాద్ అగస్టు10, ప్రభాతవార్త :** వచ్చేఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బిఎస్పి జెండా ఎగరవేస్తామని బిఎస్పి సీనియర్ నాయకులు చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జ విజయ్ ఆర్యా క్షత్రియ అన్నారు, బుదవారం చేవెళ్ల కార్యవర్గ సభ్యులతో విజెయ్ ఆర్యా ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని బిఎస్పి పార్టీ కార్యాలయంలో బిఎస్పి రాష్ట్ర అద్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ను కలిశారు, ప్రవీణ్ కుమార్ నెలరోజుల విదేశి పర్యటన సందర్భంగా ఆయనను కలిసి సంతోష కరమైన ప్రయాణం కావాలని తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లి ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బిఎస్పి జెండాను ఎగరవేస్తామని ఎన్నికల్లో కచ్చితంగా బిఎస్పి పార్టీ వైపు అన్ని వర్గాల ప్రజలు చూస్తున్నారని ఆర్‌ఎస్పి పేర్కోన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పై మోపుతున్న నిత్యవసర ధరలు ప్రజా ప్రయోజనాలను మరిచి, రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టుల పేరుతో మెగా కంపెనీలకు, కేంద్ర ప్రభుత్వం అంబనీ, అదానీలకు ప్రజా దన్నాన్ని కమీషన్‌ల కోసం కట్టబెట్టి వాటి బారాన్ని సామాన్య ప్రజల పై మోపుతుందన్నారు, ఈ సందర్భంగా విజెయ్‌ార్యా మాట్లాడుతూ డా.ఆర్ ప్రవీణ్ కుమార్ తన ఉన్నత పదవిని తునప్రాయంగా వదిలి అగ్రవర్ణ పార్టీలు తమ అవసరాల కోసం జెండాలను మోపించుకుంటు వారి హక్కులను కాలరాస్తున్న ఎస్సి, బిసి, ఎస్టీ, మైనార్టీ అగ్రవర్ణ పేదలను వంచించి అధికారాన్ని అనుభవిస్తున్న పార్టీల వెతిరేకిస్తు వాటికి బుద్ధి చెపడానికి నిరుపేదల గోంతుకై బడుగు బలహీణ వర్గాలకు అధికారం కట్టబెట్టడానికి నిరంతరం తన ప్రయాణాన్ని కోనసాగిస్తున్న ఆర్‌ఎస్పి, బిఎస్పి వెంట బహుజనులందరు నడుస్తున్నారని ప్రగతి భవన్ పై నీలి జెండాను ఎగరవేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం అద్యక్షులు రాజమహేంద్ర వర్మ, ఇన్‌చార్జ అబ్రహామ్‌లింకన్, ఉపాద్యాక్షుడు కర్రె శ్రీశైలం, జె. చందు ట్రెజరర్ , జామ చెంద్రం జనరల్ సెక్రటరి, చేవెళ్ల ప్రభుచరణ్ మొయినాబాద్ మండల అద్యక్షుడు, సిఎచ్ శ్రీనివాస్ శాబాద్ మండల అద్యక్షులు, శంకర్ పల్లి ఎ.నాగేష్‌బాబు, నవాపేట్ సుదాకర్, గోపాల్, మాసగళ్ల అరుణ్, భాస్కర్ సోషల్ మీడియా ఇన్‌చార్జ న్యాలటి హరి తధితరులు పాల్గోన్నారు.



మొక్కలు నాటుతున్న పోలీస్ సిబ్బంది

## ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి

**పోలీస్ ఇన్‌స్పెక్టర్ అశోక్**

**షాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని షాబాద్ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపారు. వన మహోత్సవం భాగంగా బుధవారం షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తన సిబ్బందితో కలిసి పోలీస్ ఇన్స్పెక్టర్ అశోక్ మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రకృతిని కాపాడేది కేవలం చెట్లేనని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాని్న పరిరక్షించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు బాల్‌రాజ్, మహేష్‌రెడ్డి, ఏఎస్సై శంకర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

**ఘనంగా జన్మదిన వేడుకలు**

**చేవెళ్ళ, ఆగస్టు 10, ప్రభాతవార్త**

చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుదవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను మండలంలోని కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్‌కు కట్ చేసి ఘనంగా జన్మదినం జరుపుకున్నారు. టిపిసిసి సంయక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కాంగ్రేస్ పార్టీ కార్యదర్శులుగా మదుసూదన్‌గుప్తా, పెంటయ్యగౌడ్, మండల పార్టీ అద్యక్షులు వీరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## మాలకుంటను పరిశీలించిన జడ్పీటీసీ

**షాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :**

ఇటీవల కురిసిన భార వర్షాలకు నిండిపొంగి ప్రవహిస్తున్న కక్కులూర్ మాలకుట చెరువు అలుగును జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో అనురాధతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు మధుసూదన్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, ఎంపీటీసీ కరుణాకర్ తదితరులు చెరువు నీరు రోడ్డుపై నుండి ప్రవహించడంతో కక్కులూరు, కేసారం, అంతారం తదితర గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలుగతున్నట్లు చెప్పారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వివరించారు. వారి అభ్యర్థన మేరకు వెంటనే కల్వర్టు నిర్మాణానికి నిధులను అందిస్తానన్నారు. అలాగే మండలంలోని ప్రమాదకరంగా ఉన్న రోడ్లకు అవసరమైన నిధులను వెంటనే ఇస్తామని వివరించారు.

## ప్రతి ఓటరుకు ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలి

**మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్**



ఫారం 6బి నమూనాలను అందిస్తున్న ఆర్ఐ

**పెద్దేముల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** గరుడ యాప్‌లో ప్రతి ఓటరుకు ఆధార్‌కార్డుతో అనుసంధానం చేయాలని మండల రెవిన్యు ఇన్స్‌పెక్టర్ రాజిరెడ్డి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆయా గ్రామాల బిఎల్‌ఓతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఓటరుకు ఆధార్‌కార్డుతో అనుసంధానం చేయడంతో పాటు మరణించిన, వలస వెళ్ళిన ఓటర్ల వివరాలను సేకరించాలని సూచించారు. అనంతరం బిఎల్‌ఓలకు పారం 6బి నమూనాలను అందజేసారు.



తలారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం పిఎం కిసాన్‌కు ఇకెవైసి చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్న తలారం సర్పంచ్ గుడెం సురేందర్, వ్యవసాయ అధికారులు (చేవెళ్ళ - ప్రభాతవార్త)

## దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత కాంగ్రెస్‌ది - మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్

**ధర్నాచౌక్, ఆగస్ట్ 10, ప్రభాతవార్త :** దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం దోమలగూడలో నిర్వహించిన ఆజాదికా గౌరవ యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రజలకు హామీలు ఇస్తూ, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. దళితునికి మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం అంటూ కేసీఆర్ హామీలు ఇచ్చి అధికారంలోకి వస్తే, మోదీ ప్రతి ఒక్కరి ఎకౌంట్‌లో 15 లక్షలు వేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ చేస్తూ, కార్పోరేట్లకు అనుకూలంగా పాలన సాగిస్తున్నాడని విమర్శించారు. ఆనాడు దేశానికి స్వాతంత్రం తెచ్చింది, నేడు తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. ప్రజలకు బీజేపీ టీఆర్ఎస్‌లపై నమ్మకం పోయిందని, కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీనేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు వి.డి.కృష్ణ, మాజీ కార్పోరేటర్ కల్పనాయాదవ్, వాజిద్‌హుస్సేన్, నగర ఉపాధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, మేడి సురేష్, గుర్రం శంకర్, జి.ఎన్. కేశవ్, అంజియాదవ్, ధరణి పాల్గొన్నారు.



ఆజాది కా గౌరవ్ యాత్రలో అంజన్‌కుమార్ యాదవ్

## దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

**కంటోన్మెంట్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** మేధోపరమైన వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు తగిన శిక్షణ ఇచ్చి వారి అభ్యున్నతికి సేవలు అందిస్తున్న నేషనల్ ఇనిస్టిట్యూట్ పర్దా ఎం పవర్‌మెంట్ సేవలు అమోఘమైనవని నీపిడ్ ఫినోమ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి.నాంచారయ్య, ఫినోమ్ సిఈఓ మహిపాల్‌రెడ్డిలు పిలుపు నిచ్చారు. నీపిడ్ ఫినోమ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం బోయిన్‌పల్లిలోని జాతీయ మానసిక వికలాంగుల కేంద్రంలో మానసిక వికలాంగుల కేంద్రంలో శిక్షణ పొందుతున్న 100 మంది చిన్నారులకు 25 లక్షల విలువ వివిధ రకాల కిట్లను,6లక్షల విలువ చేసే మారుతీ వ్యాన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగవైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అదే విధంగా వారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నీపిడ్ ఫినోమ్ సంస్థ ప్రతినిధులు శివానంద్, రామ్‌కుమార్, గణేష్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో ప్రదర్శించిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.




వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న మానసిక వికలాంగులు

## తమపై ఎవరు కూడా సానుభూతి చూపించాల్సిన అవసరం లేదు - బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్

**చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** ప్రతిభా సామర్థ్యాలు, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలకు చేరువ అయ్యేందుకే స్వేరోస్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు ఫెలోషిప్‌లు అందజేయనున్నట్లు స్వేరోస్ నెట్‌వర్క్ వ్యవస్థాపకులు, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో స్వేరోస్ ఫౌండేషన్ అధ్యక్షుడు మోదుగు దేవదాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎంబిబిఎస్, ఇంజనీరింగ్, వివిధ పీజీ కోర్సులు అభ్యసిస్తున్న 30 మంది పేద విద్యార్థులకు నిర్వాహక సంస్థ ద్వారా రూ.4.80లక్షల విలువ చేసే ల్యాప్‌టాప్, చెక్కులు అందించి ప్రసంగించారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను నిరాశపరిచేందుకే పలానా తక్కువ కులానికి చెందినవారినే ప్రోగ్రామింగ్ తయారు చేశారని, తమపై ఎవరూ కూడా సానుభూతి చూపించాల్సిన అవసరం లేదని, ఈ తరం విద్యార్థులు రాత్రి, పగలు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నెట్‌వర్క్ కార్యనిర్వాహక ఛైర్మన్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య, సీనియర్ స్వేరో నాయకులు కందికంటి విజయకుమార్, ముత్యాల కిషన్, డాక్టర్ అరుణకుమారి, ప్రొఫెసర్ రామకృష్ణ, పైలాన్ కృష్ణ, ప్రొగ్రెసివ్ పేరెంట్స్ అసోసియేషన్(పిపిఏ) రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య, స్వేరోస్ నెట్‌వర్క్ కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్

## జిహెచ్ఎంసి వార్డు కార్యాలయ ఆవరణలో మొక్క నాటిన కార్పొరేటర్

**బేగంబజార్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా బేగంబజార్ జిహెచ్ఎంసి వార్డు కార్యాలయం ఆవరణలో ఉన్న పార్క్‌లో జిహెచ్ఎంసి,హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలను కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్ నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి 14 డిప్యూటి కమీషనర్ డి.డి నాయక్, హార్టికల్చర్ మేనేజర్ భూమ, యుసిడి అధికారులు, సానిటేషన్ సూపర్‌వైజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. కాగా స్థానికులు కొందరు వచ్చి పార్క్‌లో మొక్కలు తీసివేయాలని ఎమ్మెల్యే రాజాసింగ్ చెప్పడంతో అధికారులకు ఫోన్ చేసి రెండు వరుసల మొక్కలు తీసివేసినట్లు తెలిసింది.



మొక్క నాటుతున్న కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్

## నాటకోత్సవాలు ప్రారంభం

**చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సుప్రసిద్ధ సినీనటులు, నటవిరాట్ రావుగోపాలరావు నాటకోత్సవాలు చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథులుగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్, తెలంగాణ చిలనచిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అనీల్ కూర్మాచలం హాజరై ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటులు సుబ్బరాయశర్మ, కిన్నెర సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, సుబ్బారావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

## ఇంటింటికీ జాతీయ జెండా పంపిణీ



మొక్క నాటుతున్న మాజీ కార్పొరేటర్ లాస్య నందిత




జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న బోనాలశ్రీనివాస్‌గుప్త



జాతీయ గీతాన్ని ఆలకిస్తున్న అసిస్టెంట్ మేనేజర్ సుఖేందర్‌రెడ్డి, ఆర్టీసి ఉద్యోగులు



జాతీయ జెండా పంపిణీ చేస్తున్న దేశబోయిన రఘు

**ఖైరతాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** ఖైరతాబాద్‌లోని బస్తీల, కాలనీలలో ఇంటింటా జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ పి.విజయారెడ్డిల నేతృత్వంలో జాతీయ పతకాలను పంపిణీ చేయడం జరిగింది. బల్దియా ఆధీనంలోని ఎస్ఎస్ఎ పోలీసు విభాగం తదితర వంటి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు సేవాసంస్థలు, పలు అసోసియేషన్ల ప్రతినిధుల బృందం వారు జాతీయ జెండాల పంపిణీలో పాల్పంచుకున్నట్లు స్పష్టమవుతోంది. 75 సంవత్సరాలు స్వాతంత్ర్యం వచినందున ఈ యేటా ఘనంగా స్వాతంత్ర వేడుకలను జరుపుకునేందుకు అంతా సిద్ధమవుతున్నారు. ఇదంతా వజ్రోత్సవాల సందర్భమేనని వారంటున్నారు. ఏదిఏమైనా వేడుకలు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు, పలు సేవాసంస్థల ట్రస్టుల, అసోసియేషన్ వారు సైతం వేడుకలకు ముందునిలుస్తున్నారు.

**చిక్కడపల్లి :** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా వజ్రోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు జిహెచ్ఎంసి సర్కిల్-15 ఇంచార్జ్ డిప్యూటీ కమిషనర్ మురళీ వివరించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో సుమారు 70వేల జాతీయ జెండాలు, మరో 70వేల జాతీయ నమూనా స్టిక్కర్లను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రామ్‌నగర్ డివిజన్‌లో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. జిహెచ్ఎంసి ముషీరాబాద్ సర్కిల్ పరిధిలోని 6 డివిజన్‌లలో ఒక్కో డివిజన్‌కు ఒక్కో నోడల్ అధికారిని నియమించడం జరిగిందని, ఆ అధికారి పర్యవేక్షణలో ఎస్ఎఫ్ఏలు, యూఎంఎన్‌లు, ఇతర సిబ్బంది జాతీయ జెండాల పంపిణీ చేపడుతారన్నారు. వారం రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది అందజేసిన జాతీయ జెండాను పౌరులు తమ ఇండ్లపై ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్, జిహెచ్ఎంసి కార్పొరేటర్ల సహకారం పూర్తిస్థాయి లో తీసుకుంటున్నట్లు వివరించారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మనందరం స్వాతం త్ర్య ఫలాలను అనుభవిస్తున్నామని, ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్య స్వేచ్ఛావాయువుల ను పీల్చుకుంటున్నామని గుర్తు చేశారు. భారతదేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సంబురాలోల ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆమె కోరారు.

**సికింద్రాబాద్ :** 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకోవాల్సిన అవసరం ఉందని, ఇందులో యువకులు మరింత ఉత్సాహంగా పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది దేశబోయిన రఘు అన్నారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వారాసిగూడ, రాఘవేంద్రనగర్‌లలో ఇంటింటికి తిరిగి జాతీయ పతాకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించుకొని 75 వసంతాలు గడుస్తున్న సందర్భంగా దేశం ఎంతో వైభవంగా ఉత్సవాలను జరుపుకుంటోందని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరు జాతీ య పతాకాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యాక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

**అడ్డగుట్ట :** 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు ఆర్టీసి ఉద్యోగులు, కాలనీ ప్రతినిధులు, విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులందరు భాగస్వాములై దేశ భక్తిని చాటి చెప్పాలని కంటోన్మెంట్ డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) సుఖేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుధవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిపోలో జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు 75వ స్వాతంత్ర వజ్రోత ్సవాలను పురస్కరించుకొని వారం రోజుల పాటు ప్రతి ఉదయం 11 గంటలకు జాతీయ గీతాన్ని ఆలకించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎఫ్ బాల్‌రాజ్, ఆర్టీసి సూపర్‌వైజర్లు సుందర్, వేణుగోపాల్, దయాకర్‌రెడ్డి, ముత్యాలు, రమేశ్, కుమార్, సింహారెడ్డి పాల్గొన్నారు.

**కంటోన్మెంట్ :** స్వతంత్ర భారత వజ్రోత ్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములై ఇంటింట జాతీయ పతాకాలను ఎగరవేయాలని మాజీ కార్పొరేటర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత పిలుపునిచ్చారు. స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటుతూ ఇంటింటికి జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, టిఆర్ఎస్ నాయకులు శివకుమారి, బత్తుల నారాయణ, పంగ రాజయ్య, జోడి బ్రదర్స్ సంతోష్, పరశరామ్, నర్సింగ్, నాగినేని సరిత, సదానంద్ గౌడ్, ముప్పిడి మధుకర్, అశోక్, సానాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అఫ్జల్‌గంజ్ :** స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన,గణ,మన 50 రోజులు పాల్గొన్నండి జాతీయ జెండాను ఎగురవేయండి-జాతీయ గీతం ఆలపించండి నినాదాన్ని పిలుపు నిచ్చారు. 50 రోజులపాటు జాతీయ జెండాను ఎగురవేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఏక్తా పార్టీ ప్రతినిధులు, విద్యార్దులు, అభిమానులు, వ్యాపారులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న శ్రీగణేష్ తదితరులు

## ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి

**కంటోన్మెంట్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** ప్రజలు ఎల్లప్పుడు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు శ్రీగణేష్ పౌండేషన్ సంస్థ ఛైర్మన్ ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బుధవారం 5వ వార్డు కాకగూడలో శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ మేరకు పూజలు నిర్వహించి ప్రజలందరు ఆయురారోగ్యలతో సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు హారితహారం

**చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** మాతా వాకర్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు సిహెచ్.విశ్వనాథ్‌రెడ్డి, ముఖ్యసలహాదారు ఎ.రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా పద్మాకాలనీలోని సమోసా పార్కు వద్ద మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షుడు వి.నాగభూషణం హాజరై వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి డాక్టర్ శరత్‌కుమార్, కార్యదర్శి కేశవ్‌రావు దేశ్‌పాండే, కార్యనిర్వాహక కార్యదర్శులు అల్లాడి శ్రీనివాస్, ఉదయ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.




మొక్కలను పంపిణీ చేసిన దృశ్యం

## బిహార్ పరిణామాలు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా జరిగే అవకాశం

### - రాష్ట్రీయ జనతాదళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు శోభాయాదవ్

**చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** బిహార్ రాష్ట్రంలో రాజకీయ మార్పుతో బిజెపి పార్టీకి గడ్డురోజులు ప్రారంభమైనట్లేనని రాష్ట్రీయ జనతాదళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు, సౌత్ ఇండియా ఇంచార్జ్ శోభాయాదవ్ వ్యాఖ్యానించారు. బుధవారం బాగ్‌లింగంపల్లి ఆమె విలేకరులతో మాట్లాడారు. బిహార్ రాష్ట్రంలో జరిగిన పరిణామాలే ఇతర రాష్ట్రాల్లో జరిగే అవకాశం లేకపోలేదని, ముందుగానే పసిగట్టిన నితీష్ సర్కార్ వేగంగా పావులు కదపడంతో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలిందని, ఇందులో భాగంగా జేడీ(యు) అగ్రనేత నితీష్ కుమార్ తన రాజకీయ చతురతతో కాంగ్రెస్, ఆర్‌జేడీలతో కొత్తగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామం, ఈ సంఘటన బిజెపికి మింగుడుపడడం లేదని అన్నారు. విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలకు షాక్ ఇస్తున్న బిజెపి ఆ పార్టీ నితీష్‌కుమార్ భారీ షాక్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారిందని అన్నారు. జేడీ(యు)ను బలహీనపరిచేందుకు బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఈ పరిణామాలు చోటుచేసుకోవాల్సి వచ్చిందన్నారు.

## నిషేధిత నార్కోటిక్ సింథటిక్ డ్రగ్ తయారి కేంద్రం గుట్టురట్టు

**మన్సూరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** గుట్టుచప్పుడు కాకుండా నడుపుతున్న నిషేదిత నార్కోటిక్ సింథటిక్ డ్రగ్ తయారి కేంద్రాన్ని భువనగిరి ఎస్ఓటి పోలీసులు మరియు ఉప్పల్ పోలీసులు గుట్టురట్టుచేశారు. గుంటూరు కు చెందిన పులిచర్ల శ్రీనివాస్‌రెడ్డి (52) నగరంలో తార్నాకలో నివసముంటున్నాడు. అయితే ఐడిఏ ఉప్పల్‌లో ఆక్షాజ్ మోలో రిసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను నాంపల్లి లెనిన్‌బాబు నెలకొల్పాడు. కాగా లెనిన్‌బాబు గతంలో ఆర్గానిక్ కెమిస్ట్రీలో పిజీ చేసి సైంటిస్ట్‌గా రకరకాల కంపెనీలో పనిచేశాడు. అనంతరం 2014 లో ఆక్షాజ్ అనే కంపెనీని నాచారంలో నెలకొల్పాడు. అందులో కొన్ని ఔషదాలు తయారుచేసి అనంతరం ఉప్పల్‌కు తన ల్యాబ్‌ను 2019లో మార్చాడు. కాగా యాదగిరి అనే వ్యక్తి లెనిన్‌బాబుకు శ్రీనివాస్‌రెడ్డిని పరిచయం చేయడంతో ఇద్దరు కలిసి నిషేదిత డ్రగ్స్‌ను తయారు చేయడం ప్రారంభించారు. కాగా శ్రీనివాస్‌రెడ్డిపై 2018 లో ఇదే తరహా కేసులో జైలు జీవితం గడిపాడు. అనంతరం గత 3 నెలల క్రితం లెనిన్‌బాబును మళ్లీ కలిసి ఉప్పల్‌లో ఉన్న ల్యాబ్‌లో నిషేదత డ్రగ్స్‌ను తయారుచేస్తుండగా విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టి వారిని ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 30 లక్షల విలువచేసే మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు.

## లయన్స్‌క్లబ్ ఆఫ్ శతాబ్ది ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శతాబ్ది ఆధ్వర్యంలో బుధవారం క్లబ్ కో ఛైర్మన్ పేరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా నగరంలోని వివిధ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన వస్తువులు, పరికరాలను పంపిణీ చేశారు. ఉప్పల్‌లోని రెండు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని రెండు ఎలక్ట్రానిక్ బోర్డులు, ల్యాప్‌టాప్ సపోర్ట్‌తో ఏర్పాటు చేశారు. అదే విధంగా 50 బెంచీలు, 1100 మందికి బెల్టులు, షూ ఇవ్వడం జరిగింది.

## భారతీయ సంస్కృతి ప్రపంచంలోనే ఉన్నతమైంది

**చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** భారతీయ సమాజానికి చెందిన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక, బావోద్వేగ అంశాలు సంస్కృతికి మూలమైన కళలు, జీవన విధానం, సహజీనం, సంప్రదాయాలు, విశ్వాసాలు ప్రపంచంలోనే అత్యున్నత మైనవని సికింద్రాబాద్ వైజ్ మెన్ క్లబ్ సంస్థ కార్యక్రమ నిర్వాహకులు వైఎస్ఆర్.మూర్తి అన్నారు. 76 సంవత్సరాలు స్వాతంత్ర్య దినోత్సవాలను జరుపుకుంటున్న తరుణంలో 'భారతీయం' అనే అంశంపై నిర్వహించిన కవితాగోష్టిలో ప్రముఖులు పాల్గొని మన సంస్కృతిని ప్రతిబింబించే నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. నేడు కూచిపూడి నృత్యాలు ప్రపంచంలోనే మంచి ఆదరణ పొంది అనేకదేశాలలో విశ్వవిద్యాలయాల్లో నృత్యాంశంగా చేర్చారని, కూచిపూడి నృత్యగురువులు వేముల రాధిక వివరించారు. వైజ్‌మెన్ సంస్థ-2022-23 సంవత్సరం నూతన కార్యవర్గ అధ్యక్షుడు రామాగౌడ్‌ను అంతర్జాతీయ రీజనల్ డైరెక్టర్ ఎన్.రామంలింగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేయించారు. వైఎస్ఆర్.మూర్తి సంస్థకు అనుబంధ సేవ స్వచ్ఛ్‌గా ఫ్రెండ్స్ సర్కిల్ అనే నూతన సంస్థకు శ్రీకారంచుట్టారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎస్.శంకర్‌రెడ్డి, షహనాఖాన్ తదితరులు పాల్గొన్నారు.



నృత్యకళాకారులను సత్కరించిన దృశ్యం

## నాటక రంగాన్ని కాపాడుకోవాలి - జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు

**చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** నాటక రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు అన్నారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సుప్రసిద్ధ సినీనటులు, నటవిరాట్ రావుగోపాలరావు నాటకోత్సవాలలో భాగంగా బుధవారం జరిగిన రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ ఎ.రామలింగేశ్వ రరావు హాజరైన నాటకరంగానికి చెందిన కళాకారులను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్, బిఎం.రెడ్డి దర్శకత్వం వహించిన 'సాక్షి' నాటక ప్రదర్శన అద్భుతంగా సాగింది. అదే విధంగా మల్లాది రవికిరణ్ రచన, మల్లాది భాస్కర్ దర్శకత్వంలో 'లెక్క తప్పింది' నాటక ప్రదర్శన అందరిని ఆలోచింపచేసింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాటక రచయిత డాక్టర్ డి.ఉదయ్‌భాస్కర్, ఎపి ప్రభుత్వ పూర్వ అదనపు కార్యదర్శి డాక్టర్ బిఎన్ఎస్.కుమార్, ప్రముఖ చారిత్రక నాటక పరిశో ధకులు డాక్టర్ పుచ్చా వెంకటరామశాస్త్రి, నిర్వహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, సుబ్బారావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ పూల మొక్కల పంపిణీ

**చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** మాతా వాకర్స్‌క్లబ్ ముఖ్యసలహాదారు రామలింగేశ్వరరావు, కార్యనిర్వాహఖ కార్యదర్శులు నీలా దయానంద్, అల్లాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి పూల మొక్కల పంపిణీ చేశారు. రిటైర్డ్ ఐజి (ఫోరెన్సిక్) నరసింహామూర్తి సతీమణి మంజుశ్రీలకు మొక్కలను అందించారు.

## మొదటి దశలో మురికి వాడల్లో, పార్కుల్లో సిసి కెమెరాలు

### - స్టాండింగ్ కమిటీలో 10 అంశాలకు ఆమోదం

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో మొదటి దశలో మురికి వాడలు, పార్కులలో 8000 సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు రెండు సంవత్సరాల పాటు నిర్వహించేందుకు రూ. 19,18,52,480 మంజూరుకి స్థాయి సంఘం ఆమోదం తెలిపింది. బుధవారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం స్థాయి సంఘం సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మేరకు మాట్లాడుతూ కమిటీ సభ్యుల సహకారంతో స్టాండింగ్ కమిటీ సమావేశంలో 10 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో స్థాయిసంఘం సభ్యులు దేవేందర్‌రెడ్డి, అబ్దుల్ సలాం షాహిద్, పర్వీనా సుల్తానా, సామల హేమ, విజయకుమార్‌గౌడ్, మహమ్మద్ రషీద్, ఫరీదుద్దీన్, సిఎన్ రెడ్డి, మందాడి శ్రీనివాస్‌రెడ్డి, రావుల శేషగిరి, ప్రేమ్‌కుమార్‌తో పాటు కమిషనర్ లోకేష్‌కుమార్, జాన్‌కెనడీ, అర్భన్ బయోడైవర్సిటీ అదనపు కమిషనర్ కృష్ణ, అదనపు కమిషనర్ అడ్మిన్ సరోజ, ఈఎన్‌సి సరోజ, జియాఉద్దిన్, సిఈ దేవానంద్, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్‌రెడ్డి, అదనపు శ్రీనివాస్, జోనల్ కమిషనర్ శంకరయ్య, మమత, పంకజ, శ్రీనివాస్‌రెడ్డి, స్మామాట్ అశోక్‌లు పాల్గొన్నారు.

ఎల్‌బినగర్‌జోన్ ఉప్పల్ సర్కిల్‌లో హైదరాబాద్ భూపాలపట్నం అర్భన్ పరిధిలో రద్దీ తగ్గించేందుకు నేషనల్ హైవే 163 ఆరులైన్ల ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ఇపిపి ప్రాతిపదికన 7.95 కిలోమీటర్ల నుంచి 14.20కిలోమీటర్లు పెంచుతూ రూ.1274.09లక్షల సవరించిన మొత్తానికి పరిపాలనపరమైన మంజూరి ఆమోదం. కాగా వాస్తవ పరిపాలన మంజూరు రూ. 950.65 లక్షలకు సవరిస్తూ కమిటీ ఆమోదం. శేరిలింగంపల్లి జోన్‌లోని గచ్చిబౌలి విలేజ్ వార్డునెంబరు.105 సర్వేనెంబరు.25లో ఐఎస్‌బి రోడ్ నుంచి ఎంప్లాయిస్ కాలనీ వరకు 600 మీటర్ల బ్యాలెన్స్ బిటి రోడ్డు నిర్మాణానికి రూ.330లక్షలతో నిర్మించేందుకు పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం. ఎల్‌బినగర్ జోన్‌లో సరూర్‌నగర్ నుంచి హాయత్‌నగర్ వరకు వయా ఇండోర్ స్టేడియం వరకు 30 మీటర్ల రోడ్డు వెడల్పునకు మాస్టర్ ప్లాన్ నందు చేర్చడం, నిర్మాణానికి 238 ఆస్తుల సేకరణకు ఆమోదం. జిహెచ్ఎంసి ఐటి సెక్షన్‌లో ఔట్ సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్న తొమ్మిది మంది జూనియర్ అనలిస్టు టయ్యర్ సేవలు 01.09.2022 నుంచి 31.08.2025 వరకు మూడు సంవత్సరాల పొడగింపుకు రూ. 93,83,508 పరిపాలన పరిపాల మంజూరికి ఆమోదం.చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ద్వారా జూన్ 30 వరకు ఆదాయ, వ్యయాల స్టేట్‌మెంట్ సమర్పించేందుకు ఆమోదం. కొండాపూర్ ఆర్‌టిఏ ఆఫీసు నుంచి మై హోం మంగళ వరకు 30 మీడర్ల రోడ్డు వెడల్పు, 36 ఆస్తుల సేకరణకు ఆమోదం. చార్మినార్ జోనల్ రాజేంద్రనగర్ సర్కిల్ రూ.578.50 లక్షలతో మోడల్ కారిడార్ దుర్గానగర్ జంక్షన్ నుంచి ఆరంగర్ వరకు రోడ్డు అభివృద్ధికి కమిటీ ఆమోదం.శేరిలింగంపల్లి సర్కిర్‌లో సిఎస్ఆర్ కింద ఐకియా ఫ్లైఓవర్ కింద రోటరీ మెంటనెన్స్ ఔరో రియల్టీ ప్రైవేటు లిమిటెడ్‌కు ఒక సంవత్సరం పొడగించేందుకు జోనల్ కమిషనర్ ఎంఒయుకు కమిటీ ఆమోదం. చార్మినార్ రాజేందర్‌నగర్ సర్కిల్‌లో రూ.263.50లక్షలతో అరాంఘర్ జంక్షన్ అభివృద్ధి, బ్యూటీఫికేషన్ పనులకు కమిటీ ఆమోదం.



ఆసిఫ్‌నగర్‌లోని దైహిబాగ్ హన్‌మాన్ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన బ్రహ్మోత్సోవాల్లో భాగంగా జరిగిన పూజలో నాంపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు.

## ఇంటింటికీ జాతీయ పతాకాల అందజేత



**అడ్డగుట్ట, ఆగస్టు 10, ప్రభాతవార్త :** 75వ స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగం గా బుధవారం అడ్డగుట్ట వెంకట్ నగర్, సాయినగర్, ఇం దిరాలక్ష్మి నగర్ ప్రాంతాల్లో బిజెపి ఎస్సీ కన్వీనర్ జి. హంసరాజ్ ఆధ్వ ర్యంలో ఇంటింటి జా తీయ పతాకాలను అందజేశారు.

## శ్రీవారి ఆలయంలో వార్షిక పవిత్రోత్సవాలు

**చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** చిక్కడపల్లి శ్రీవారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా మొదటి రోజు మంగళవారం పవిత్ర సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం యాగశాలలో హోమాలు తదితర వైవదిక కార్యక్రమాలను చేపట్టారు. సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం చేశారు. అనంతరం వేద ఘోష, మంగళవాయిద్యాల నడుమ శ్రీవారి మూలవర్లకు ఉత్సవమూర్తులకు, ఆలయంలోని ఇతర పరివార దేవతలకు, ధ్వజస్తంభానికి పవిత్రమూలాలు సమర్పించారు. ముందు గా పవిత్రాహ్వానం, స్వస్తివాచనము, రక్షాబంధనము, రుత్వికరణము, అగ్నిప్రతిష్ఠ, హవనము, వేదప్రబంధ పారాయణాలు, ఆరగింపు మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారంగా నిర్వహించారు. వెంకటేశ్వరస్వామివారికి ప్రతినిత్యం సేవలు, కైంకర్యాలు, ఉత్సవాలు జరుగుతూనే వుంటాయి. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం జాతశౌచం, మృతాశౌచం వంటి సమయాల్లో ఏవైనా తెలిసో.. తెలియకో.. పొరబాట్లు, సిబ్బంది వల్ల తప్పులు దొర్లడం మానవసహజం. ఇలాంటి వాటిని సంపూర్తిగా మన్నించమనీ, ప్రక్షాళనదిశగా, ఆలయ పవిత్రతకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు స్వామివారిని వేడుకుంటూ నిర్వహించే కార్యక్రమాన్నే పవిత్రోత్సవాలుగా భావిస్తారు. ర్వహించారు.

## గొప్ప రచయిత్రి గీతామాధవి

**చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** ప్రఖ్యాత రచయిత్రి డాక్టర్ కె.గీతామాధవి రచించిన 'అపరాజిత' గత ముప్పయ్యేళ్ళ స్త్రీవాద కవిత్వ సంకలనం(1993-2022) పుస్తకావిష్కరణ కార్యక్రమం 'నెచ్చెలి, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, వంశీ ఆర్ట్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కార్యక్రమంలో జరిగిన సాహితి సమావేశంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ రచయిత్రి డాక్టర్ కొండపల్లి నీహారిణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత్రి, సాహిత్య అకాడమి పురస్కారగ్రహీత ఓల్గా హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెంగుళూరు విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి డాక్టర్ కె.ఆశాజ్యోతి హాజరై రచయిత్రి డాక్టర్ కె.గీతామాధవి రచనలను అభినందించారు. ఆత్మీయ అతిథులుగా ప్రముఖ కవయిత్రులు శిలాలోలిత, జూపాక సుభద్ర, వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, అధ్యక్షుడు డాక్టర్ తెన్నేటి సుధాదేవి పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి : ఎమ్మెల్యే

**చిక్కడపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** గాంధీనగర్ డివిజన్‌లోని టిఆర్టీ గ్రౌండ్ లోని వార్డు కారా ్యలయంలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్థానిక మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్‌తో కలిసి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌శ్రీస్ యువనేత ముఠా జైసింహా, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, ఎర్రం శ్రీనివాస్ గుప్త, ముఠానరేశ్, గుండు జగదీశ్, రవిశంకర్‌గుప్త, ముచ్చుకుర్తి ప్రభాకర్, పి.రాజ్‌కుమార్, పి.సుధాకర్, హనుమంతు, ఇ.భాస్కర్‌రెడ్డి, చందు, మద్దే సురేశ్, మారిశెట్టి నర్సింగరావు, అరుణశ్రీ, పున్న సత్యనారాయణ, తుదుం లక్ష్మి, అరుణ, స్వరూప, సుధా, భాగ్యలక్ష్మి, డాక్టర్ మానస, నర్సు సునీత తదితరులు పాల్గొన్నారు.